

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ
# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , గురువారం 09-04-2026 సంపుటి :02 సంచిక : 170 పేజీలు :04 వెల : 3.00


# 2 లక్షలు లంచం

## తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సీఐ, ఎస్సై



హైదరాబాద్:ఏప్రిల్ 08

నకిలీ పాస్ పోర్ట్ కేసులో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఔట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ సిఐ సంపతి కనకయ్య, ఎస్సై సిద్దేశ్వర్,రూ“ రెండు లక్షలు లంచం తీసుకుం టూ ఏసీబీ అధికారులకు మంగళవారం సాయంత్రం రెడ్ హండ్రెడ్ గా పట్టుబడ్డా రు.ఈ దాడులు మంగళ వారం సాయంత్రం ప్రారంభ మై అర్ధరాత్రి వరకు కొనసాగాయి.రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కేరళకు చెందిన ఒక వ్యక్తి ఫేక్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ తో ప్రయాణించేందుకు ప్రయత్నిస్తూ ఇటీవల పట్టు పడ్డాడు శంషాబాద్ ఔట్ పోస్ట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది,అతడి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.కొద్దిరోజుల తర్వాత జైలు నుంచి అతడు రిలీజ్ అయ్యాడు.నేపథ్యంలో అతడు ప్రతి వారం పోలీస్ స్టేషన్కు హాజరవుతున్నాడు ఈ కేసులో ఛార్జ్ సీట్ ధాఖలు చేయడానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ కనుకయ్య ఎస్సై సిద్దేశ్వర్,తో కలిసి బాధితుడి నుంచి 15 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.




వాషింగ్టన్: ఇరాన్‌తో రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేసే దేశాలపై 50 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. తమ దేశాలకు ఉత్పత్తులు ఎగుమతి చేసే దేశాలపై ఈ టారిఫ్‌లు విధిస్తామన్నారు. ఈ విషయంలో ఏ దేశాన్ని మినహాయించేది లేదని ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. తక్షణం ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్టు పేర్కొన్నారు.ఇరాన్‌తో కుదిరిన ఒప్పందంలో భాగంగా యురేనియం ఎన్రిచ్‌మెంట్ ప్రోగ్రాంను నిలిపివేసేందుకు ఆ దేశం అంగీకరించిందని ట్రంప్ దీనికి ముందు ప్రకటించారు. తాజా పరిణామాలను పాలనాపరమైన మార్పుగా పేర్కొన్నారు. ఇరాన్‌పై సుంకాలు, ఆంక్షల నుంచి ఉపశమనం కల్పించేందుకు ఆదేశంతో చర్చలు జరుపుతున్నట్టు చెప్పారు. భవిష్యత్తులో ఆ దేశంలో కలిసి చేస్తామన్నారు. అణుకేంద్రాలపై దాడుల వల్ల ఏర్పడిన వ్యర్థ పదార్థాలను ట్రెహాన్ సహాయంతో వెలికితీసి తొలగిస్తామని చెప్పారు. కాల్పుల విరమణ ప్రతిపాదనలోని 15 అంశాల్లో చాలామటుకు ఏకాభిప్రాయం కుదిరిందని తెలిపారు. మిలటరీ లక్ష్యాలను తాము దాదాపు సాధించినట్టు ప్రకటించారు.

# కేంద్ర మాజీ మంత్రి మొహసినా

## కిద్వాయ్

## కన్నుమూత



ఏప్రిల్ 08,2026

కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి మొహసినా కిద్వాయ్ (94) బుధవారం కన్నుమూశారు.కిద్వాయ్ ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో,జాతీయ స్థాయిలోనూ తనదైన ముద్ర వేశారు.ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ ప్రభుత్వాలలో కేంద్ర మంత్రిగా పనిచేశారు.కిద్వాయ్ మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.ఆమె మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.




## అసెంబ్లీ ఎన్నికల తర్వాత

# తెలంగాణపై ఫోకస్

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

## రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన

# గులాంగిరి చేస్తోంది




హైదరాబాద్, ఏప్రిల్ 8 : దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చిన సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు(బుధవారం) తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు.

# రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోంది



హైదరాబాద్, ఏప్రిల్ 8 : దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చిన సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు(బుధవారం) తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు.కొత్త రాజకీయాలను పరిచయం చేస్తా..రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు.ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తా..ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్



హైదరాబాద్, ఏప్రిల్ 08: ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు.వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు.బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు.తెలంగాణలో హేట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు. ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది హేట్ స్పీచ్ కాదా? అని సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు.బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# ఎంపీలను కాదు.. ఎమ్మెల్యేలను పెంచాలి

స్వాతంత్ర్యానంతరం డీలిమిటేషన్ కమిషన్‌ను నాలుగుసార్లు ఏర్పాటు చేశారు. ఆ కమిషన్ల ప్రకారం, లోక్‌సభ స్థానాల సంఖ్య 1952లో 489గా, 1963లో 522గా, 1973, 2002లో 543గానూ నిర్ణయించారు. అయితే 1981, 1991 జనగణనల తరువాత ఎటువంటి కమిషన్లనూ ఏర్పాటు చేయలేదు.84వ రాజ్యాంగ సవరణ ప్రకారం, 2026 తర్వాత జరిగే మొదటి జనగణన ఆధారంగా మాత్రమే తదుపరి డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) జరగాలి. అప్పటివరకు ఆయా నియోజకవర్గాల సరిహద్దులను మార్చడానికి వీల్లేదు. ఈ సవరణ ప్రధాన ఉద్దేశ్యం రాష్ట్రాల మధ్య జనాభా పెరుగుదలలో ఉన్న అధిక వ్యత్యాసాల కారణంగా పార్లమెంట్‌లో వాటి దామాషా ప్రాతినిధ్యం మారిపోకుండా చూడటం. కొన్ని రాష్ట్రాలు జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేయగా, మరికొన్ని రాష్ట్రాల్లో మాత్రం ఆశించిన స్థాయిలో అమలు కాలేదు. ఇప్పటికీ పలు రాష్ట్రాల మధ్య జనాభా పెరుగుదలలో వ్యత్యాసం ఎక్కువగానే ఉంది. అందువల్ల ప్రస్తుత జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేస్తే, జనాభాను సమర్థంగా నియంత్రించిన పలు రాష్ట్రాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదముంది.మొదటి లోక్‌సభ (1952) ఏర్పడే నాటికి 17.3 కోట్ల మంది ఓటర్లకు ప్రాతినిధ్యం వహిస్తూ దేశంలో మొత్తం 489 స్థానాలు ఉండేవి. గత ఏడు దశాబ్దాల్లో మన దేశ జనాభా, దాంతోపాటే ఓటర్ల సంఖ్యా పెరిగింది. ఈ

# పతనమవుతున్న డాలర్ వైభవం

అమెరికాపై ప్రపంచ దేశాలు క్రమేణా విశ్వాసాన్ని కోల్పోతున్నాయి. సుంకాలు, ఆంక్షలతో సకల దేశాలను బెదిరించడం మొదలుపెట్టిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై యుద్ధానికి వెళ్లి అనూహ్య ఉపద్రవాలను కొనితెచ్చుకుంటున్నాడు. స్వదేశంలోను, విశాల ప్రపంచంలోను పరిహాసాల పాలవుతున్నాడు. ఆయన విధానాలు అమెరికా, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్నాయి.

సైనిక సామర్థ్యాలకు తోడుగా దౌత్యనీతి, రాజకీయ విధానాలు యుద్ధ జయాపజయాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తాయి. రాజకీయ పర్యవసానాలను కాకుండా అంతర్జాతీయ విపణిని దృష్టిలో పెట్టుకుని ట్రంప్ చేస్తున్న ప్రకటనలు న్యూయార్క్ షేర్ బజార్‌కు తాత్కాలిక ఉపశమనం మాత్రమే కలిగిస్తున్నాయి. భారీగా వాటిల్లుతున్న దీర్ఘకాలిక నష్టాన్ని నివారించలేకపోతున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా పెత్తనానికి సంకేతం డాలర్. ఈ కరెన్సీ ప్రాభవ ప్రాబల్యాలు చమురు క్రయవిక్రయాలపై ఆధారపడి ఉన్నాయనడం సత్యదూరం కాదు. 1973లో అరబ్బుఇజ్రాయెల్ యుద్ధం అనంతరం చమురు ధరలు మిన్నంటాయి. నాటి అమెరికా విదేశాంగ మంత్రి మరుసటి సంవత్సరం హెన్రీ కిసింజర్ చొరవతో 1974లో సౌదీ అరేబియా అమెరికా మధ్య ఒక ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం అంతర్జాతీయంగా చమురు విక్రయాలన్నీ అమెరికన్ డాలర్లలో నిర్వహించాలి. అప్పటి నుంచీ ప్రపంచవ్యాప్త వాణిజ్య లావాదేవీలలో డాలర్ ప్రాముఖ్యం ప్రథమ ప్రాధాన్యం నుంచి ఏకైక అంతర్జాతీయ మారకంగా పరిణమించింది. చివరకు తెలుగునాట గ్రామీణ బ్యాంకుల నుంచి విదేశాలలో అంతర్జాతీయ బ్యాంకుల దాకా స్విఫ్ట్ కోడ్ విధానం, ప్రపంచ బ్యాంకు కార్యకలాపాలు సమస్తం అమెరికా కనుసైగల్లో జరుగుతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్యంలో చమురు సింహభాగం ఆక్రమించడం, అది అమెరికన్ కరెన్సీతో అనుసంధానమై ఉండడంతో ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు అన్నీ కూడా న్యూయార్క్‌లోని అమెరికా కేంద్ర బ్యాంకు (ఫెడరల్ రిజర్వ్)లో తమ తమ దేశాల బంగారం నిల్వలను భద్రపరచుకున్నాయి. అంతర్జాతీయ లావాదేవీలలో సత్వర చెల్లింపులకు తోడుగా తమ కరెన్సీలో ఒడుదుడుకులు తలెత్తిన సందర్భాలలో ఈ బంగారం నిల్వలను ఆయా దేశాలు వాడుకుంటాయి.

ఇటీవలి కాలంలో అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీలపై అమెరికా రాజకీయ మేఘాలు కమ్ముకుంటున్నాయి. చమురు దేశాల సంపాదనతో బలోపేతమైన అమెరికా డాలర్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తిరుగులేని పెత్తనం చలాయిస్తోంది. చమురు ఉత్పత్తిలో అగ్రగాములు అయిన ఇరాక్, రష్యాలు తమ సంపదను అమెరికా కేంద్ర బ్యాంకులో భద్రపరచుకోగా అమెరికా ఆ ఆస్తులను కబళించడంతో ప్రపంచం విస్తుపోయింది. ట్రంప్ రెండో రాకడతో ప్రపంచ ఆర్థిక, రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి.

ఈ దృష్ట్యా డాలర్‌పై విశ్వాసంతో ముందుకెళితే మున్ముందు పెనుముప్పు వాటిల్లవచ్చని గ్రహించిన అనేక దేశాలు తమ బంగారం నిల్వలను అమెరికా కేంద్ర బ్యాంకు నుంచి ఉపసంహరించుకుంటున్నాయి. భారత్ గత ఆర్థిక సంవత్సరంలో 100 టన్నుల బంగారాన్ని వెనక్కు తీసుకున్నది. ఇరాన్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న ఫ్రాన్స్, జర్మనీ, చైనా సైతం అమెరికా నుంచి తమ బంగారం నిల్వలను వెనక్కి తీసుకుంటున్నాయి.బంగారాన్ని స్వదేశాలకు తీసుకువెళ్లడంతో పాటు ప్రత్యామ్నాయ మారకంపై కొన్ని దేశాలు దృష్టి సారించాయి. ఈ విషయంలో చైనా చురుగ్గా ఉన్నది. ఇరాన్‌తో పాటు వెనెజువెలా అమెరికా డాలర్లలో కాకుండా చైనా కరెన్సీ యువాన్లలో తమ చమురు వాణిజ్యాన్ని నిర్వహించాయి. ఈ రెండు దేశాల చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునే దేశం చైనా. రష్యా సైతం అదే బాటను అనుసరిస్తూ డాలర్ పెత్తనానికి ఎదురు తిరుగుతోంది. ఈ రెండు దేశాలే కాకుండా కొన్ని ఇతర దేశాలు సైతం డాలర్ యేతర కరెన్సీలో అంతర్జాతీయ చెల్లింపులకు ఆసక్తి చూపుతున్నాయి.

భారత్ సహా బ్రిక్ దేశాలు సి.ఐ.పి.ఎస్.తో పాటు ఎస్.పి.ఎఫ్.ఎస్ విధానంలో అంతర్జాతీయ చెల్లింపులకు శ్రీకారం చుట్టాయి.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక





# ధోని లేకుండా సీఎస్కే కోచ్ ఫ్లెమింగ్ విజయాలు సాధించలేరు

ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఇంకా గెలుపు ఖాతా తెరవలేదు. ఐదుసార్లు ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడిన ఈ జట్టు.. గతేడాది నుంచి పేలవ ప్రదర్శన కనబరుస్తూ వస్తోంది. ఐపీఎల్ 2025లో పాయింట్ల పట్టికలో సీఎస్కే ఆఖరి స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. అదే తీరును కొనసాగిస్తూ ఈ సీజన్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఒక్క విజయాన్ని కూడా సాధించలేక అట్టడుగు స్థానంలోనే ఉంది. సీజన్ ప్రారంభానికి ముందు సీఎస్కే స్టార్ ప్లేయర్ ఎంఎస్ ధోని గాయం కారణంగా మైదానంలోకి దిగకపోవడం ఆ జట్టుకు ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో సీఎస్కే కోచ్ ఫ్లెమింగ్‌పై టీమిండియా మాజీ క్రికెటర్ సదాగోపన్ రమేశ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు.2009లో ఫ్లెమింగ్ సీఎస్కే కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఆయన నేతృత్వంలోనే చెన్నై ఐదుసార్లు టైటిల్ దక్కించుకుంది. అయితే ఆ ట్రోఫీలన్నీ ధోని నాయకత్వంలోనే రావడం గమనార్హం. 2024లో సీఎస్కే కెప్టెన్సీని రుతురాజ్ గైక్వాడ్‌కు అప్పగించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి జట్టు ప్రదర్శన దారుణంగా పడిపోయిందని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రమేశ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారి తీశాయి.'ధోని లేకుండా ఫ్లెమింగ్ ఎక్కడా విజయాన్ని సాధించలేదు. ఆయన విజయాలు పూర్తిగా ధోనిపైనే ఆధారపడి ఉన్నట్టు నాకు అనిపిస్తోంది. ప్రస్తుతం క్రికెట్ చాలా వేగంగా మారుతోంది. ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను ఎలా విశ్లేషిస్తామో.. కోచ్‌ల పనితీరును కూడా అలాగే పరిశీలించాలి. కానీ ఫ్లెమింగ్ మాత్రం ఆధునిక ఆట తీరుకు తగ్గట్టు మారలేకపోతున్నారు. ఆయన ఇంకా ఐదు అడుగులు వెనుకబడి ఉన్నట్లు కనిపిస్తున్నారు' అని రమేశ్ విశ్లేషించాడు.సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఫామ్‌పైన కూడా సదాగోపన్ రమేష్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో కేవలం 41 పరుగులు మాత్రమే చేయడం నిరాశ కలిగించిందన్నారు. 'ఫోర్లు, సిక్సర్లు కొట్టేందుకు అనుభవం అవసరం లేదు. కానీ బౌండరీలను అడ్డుకోవడానికి మాత్రం అనుభవం కావాలి. సీఎస్కే బౌలింగ్‌లో అదే లోపిస్తోంది. కెప్టెన్‌గా రాణించాలంటే గైక్వాడ్ ముందుగా బ్యాటింగ్‌లో రన్స్ చేయాలి. తానే మ్యాచ్‌లు గెలిపిస్తే అతనిలో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి'






తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక








# అలియా భట్
# ఫెయిల్ అయ్యింది!

అలియా భట్ తొలిసారి 'హోస్ట్'గా వ్యవహరించిన 'స్క్రీన్ అవార్డ్స్' వేడుక ఎలా సాగినా, ఆమె మాత్రం అబాసు పాలయ్యారు. ఆ విషయాన్ని అలియా కూడా గ్రహించినట్టే ఉన్నారు. ఎందుకంటే ఫంక్షన్ తరువాత అలియా చాలా ముభావంగా కనిపించారు.వెండితెరపై వెలిగిపోవడమే కాదు, ఆ తరువాత కొన్ని సందర్భాల్లోనూ వెలగాలని ఆశిస్తూంటారు స్టార్స్. ముఖ్యంగా అందాల భామలు నటనతోనే కాదు, తమ వ్యాఖ్యానంతోనూ మురిపించే ప్రయత్నం చేస్తూంటారు. ముఖ్యంగా బాలీవుడ్ లో కొందరు అందాల తారలు 'హోస్ట్'గానూ బెస్ట్ అనిపించుకున్నారు. ఆ పంథాలోనే పయనించాలని రణబీర్ కపూర్ పత్ని అలియా భట్ పరితపించింది. ఆమె తపనకు తగ్గట్టుగా 'స్క్రీన్ అవార్డ్స్ -2026' వేడుకలో హోస్ట్ గా అలియా భట్ వ్యవహరించారు. ఆ వేదికపై ఆమెకు పార్ట్ నర్ గా సునీల్ గ్రోవర్ సాగారు. అంతా బాగానే ఉంది. కానీ, తొలిసారి ఓ పబ్లిక్ ఫంక్షన్ కు యాంకరింగ్ చేయడం వల్ల అందాలభామ అలియా అటు ఇటుగా, ఇటు అటుగా విషయాలను పలికి ప్రేక్షకులకు పిచ్చెక్కించారు.మరి అలియాకు ఆ స్క్రిప్ట్ ఎవరు రాశారో? అందులోని వివరాలను ఎలా పొందుపరిచారో? తెలియదు కానీ, యాంకరింగ్ చేయడంలో మాత్రం ఆమె అవస్థలు పడ్డారు. ముఖ్యంగా సంజయ్ లీలా భన్సాలీ గురించి చెబుతూ ఆయన రూపొందించిన కొన్ని చిత్రాలు విడుదలైన సంవత్సరాలను తప్పుగా వల్లించారు. దానిని కవర్ చేసుకుంటూ నవ్వులు పూయించే ప్రయత్నం చేసి మళ్ళీ ఫెయిల్ అయ్యారు అలియా. అలా అలియా భట్ తొలిసారి 'హోస్ట్'గా వ్యవహరించిన 'స్క్రీన్ అవార్డ్స్' వేడుక ఎలా సాగినా, ఆమె మాత్రం అబాసు పాలయ్యారు. ఆ విషయాన్ని అలియా కూడా గ్రహించినట్టే ఉన్నారు. ఎందుకంటే ఫంక్షన్ తరువాత అలియా చాలా ముభావంగా కనిపించారు.

